క్లుప్తంగా

పేస్‌లో కృష్ణాష్టమి వేడుకలు



ఉట్టికొడుతున్న మద్దిశెట్టి శ్రీధర్

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తెలుగువారి సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థినులు వేషధారణతో కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆర్.వీరాంజనేయులు తదితరులు పర్యవేక్షించారు.

డాక్టర్ గరికపాటి వర్ధంతి రేపు

ఒంగోలు మెట్రో: కళ ప్రజల కోసం అంటూ నినదించిన డాక్టర్ గరికపాటి రాజారావు 60వ వర్ధంతి ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆర్టీఓ ప్రాంగణంలో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించనున్నారు. ప్రజాపాటలు దేశభక్తి గీతాలు ఆలాపన జరుగుతుంది. కళాకారులు అరుణోదయ అంజయ్య, చిట్టి తోటి ఇందిరా, ఎస్. జయరావు, పొత్తూరి రోజారాణి, గోలిమి వెంకటేశ్వర్లు, నూతలపాటి చంద్ర హాస్యపు వల్లరి, విద్యార్థులచే జానపద రూపకాలు ప్రదర్శిస్తారు. విద్యార్థిని, విద్యార్థుల ప్రత్యేక మ్యూజిక్ షో ప్రదర్శన జరుగుతుందని అనంతరం ప్రముఖ మెజీషియన్ బీవీ రామస్‌కు, ప్రముఖ సంఘ సేవకులు మానవుల సుబ్బారావుకి ఆత్మీయ సన్మానం ఉంటుందని నిర్వాహకులు ప్రజావేదిక కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు తెలియజేశారు.

నేటి నుంచి ముగింపు గడప గడప

చీమకుర్తి: సంతనూతలపాడు నియోజకవర్గంలోని గడప గడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమం శుక్రవారం నుంచి 11వ తేదీ వరకు సంతనూతలపాడులోని 1,2 సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో జరుగుతుందని పార్టీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముగింపు విజయోత్సవ సభ 16న సంతనూతలపాడులో జరుగుతుందన్నారు.

అంగన్‌వాడీ స్కూల్ పరిశీలన



అంగన్‌వాడీ స్కూల్‌లో ఆన్‌లైన్ యాప్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ సుందర్‌బాబు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ స్కూల్‌ను డాక్టర్ సుందర్‌బాబు గురువారం పరిశీలించారు. చిన్నారులకు సంబంధించిన పరీక్షల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారా లేదా అని పరిశీలించారు. అనంతరం ఎలిమెంటరీ పాఠశాల, విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను పరిశీలించారు. డాక్టర్ శిరీష, సూపర్‌వైజర్ బాలకోటయ్య, ఎంఎల్‌హెచ్‌పీ కీర్తి, ఏఎన్‌ఎం రంజాన్‌బీ, ఆశ వర్కర్లు అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

బొమ్మరిల్లులో పూర్ ఫీడింగ్ డే

ఒంగోలు టౌన్: వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని బొమ్మరిల్లు అనాథాశ్రమంలో గురువారం పూర్ ఫీడింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. పిల్లలకు అవసరమైన నిత్యావసరాలను అందజేశారు. వాసవి క్లబ్ ఒంగోలు శాఖ అధ్యక్షుడు సత్యనారాయణకు పలువురు సభ్యులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. స్టార్ క్లబ్ టీం ప్రెసిడెంట్ లక్ష్మీ వెంకట సత్యనారాయణ, కార్యదర్శి చేదెళ్ల పవన్ కుమార్, కోశాధికారి దేవతి రవికుమార్, జోన్ చైర్మన్ టీవీ రంగస్వామి, గుర్రం రంగనాథ్, జి.బ్రహ్మానందం, సభ్యులు సత్యనారాయణ, నెరెళ్ల శ్రీనివాసరావు, లోకేష్ పాల్గొన్నారు.

రేపటి నుంచి జూనియర్ చాంబర్ వారోత్సవాలు

ఒంగోలు సెంట్రల్: జూనియర్ చాంబర్ (జేసీ) వారోత్సవాలు శనివారం నుంచి ఈనెల 15 వరకు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జేసీ వీక చైర్మన్ జాహ్నవి జనార్దన్ తెలిపారు. వారం పాటు విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు , నృత్య పోటీలుంటాయని చెప్పారు. జయప్రదం చేయాలని ఒంగోలు ప్రెసిడెంట్ రామాంజనేయులు, సెక్రటరీ మాల్యాద్రి, వీక్ కో చైర్మన్ శివకోటిరెడ్డి కోరారు. కోఆర్డినేటర్‌గా ఆత్మకూరు బ్రహ్మయ్య వ్యవహరిస్తారని చెప్పారు.

విద్యాసేవే వారి లక్ష్యం



పాఠశాలలో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్‌జేడీ సుబ్బారావు, వంశీకృష్ణ, శాంతకుమారి

కె.పల్లెపాలెం (కొత్తపట్నం): పేద పిల్లల చదువు ప్రోత్సహించడానికే డాక్టర్ శాంతకుమారి, వంశీకృష్ణ అనేక సేవలు చేస్తున్నారని ఆర్‌జేడీ వి.సుబ్బారావు కొనియాడారు. కె.పల్లెపాలెంలో గురువారం శ్రీరాం మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో నార్త్ పల్లెపాలెం స్కూల్‌లో ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ మన ఊరు, మన పిల్లలు, మన పాఠశాల అనే ఉద్దేశంతో రూ.1 లక్షతో నోటు పుస్తకాలు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. జిల్లాలో 3 లక్షల మంది చిన్నారులు చదువుకుంటున్నారని వారితో పోటీపడి చదువుకోవాలని సూచించారు. సీనియర్ ఎముకలు, కీళ్లు, నరముల, వెన్నెముక, కీళ్ల మార్పిడి స్పెషలిస్ట్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ అందరూ చదవాలి–అందరూ ఎదగాలి అనే ఉద్దేశంతో గ్రామంలో విద్యాభివృద్ధి కోసం 2015 నుంచి విద్యకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టారన్నారు. సంతాన సాఫల్య వైద్య నిపుణులు చాపల శాంతకుమారి మాట్లాడుతూ ఇటీవల చంద్రయాన్–3 ఉపయోగించి చంద్రుని దగ్గరకు వెళ్లి విజయవంతం చేశారన్నారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, వినుకొండయ్య, ఎంఈవో తులసీకుమారి, హెచ్‌ఎంలు మస్తాన్, కృష్ణప్రసాద్, తిరుమలాబి, ఉపాధ్యాయులు కొక్కిలగడ్డ సుబ్బారావు, పర్రె వెంకట్రావు, శ్రీరామ బాలసంస్కార కేంద్రాలు ఉపాధ్యాయులు సంధ్య, శ్రీపల్లవి, శిరీష, విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది మేనేజర్ సుధాకర్, పీఆర్‌వో నాగరాజు, వంశి, పున్నయ్య పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి డాక్టరేట్



విజయకుమారిని అభినందిస్తున్న కరస్పాండెంట్, వివిధ విభాగాల అధిపతులు

ఒంగోలు సెంట్రల్: క్విస్ కళాశాలలో అధ్యాపకురాలు విజయకుమారి జయరాం నాగార్జున యూనివర్సిటీ పీహెచ్‌డీ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. డాక్టర్ విజయకుమారి జయరాం మ్యాథమెటిక్స్‌లో x హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫోర్ట్ ఎఫెక్ట్ ఆన్ నాన్ న్యూటోనియన్ అండ్ న్యూటోనియన్ ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ ఎ స్ట్రెచ్చింగ్ షీట్‌ౕౕ అనే అంశంపై డాక్టర్ గంగాధర్ పర్యవేక్షణలో డాక్టరేట్ సాధించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. సూర్య కళ్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి దేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, సీఎస్‌సీ విభాగపు అధిపతి డాక్టర్ బుజ్జిబాబులు అభినందించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు పరిశోధనపై దృష్టి సారించి ఎక్కువ సమయం పరిశోధనకు కేటాయించి నూతన విషయాలు కనుగొనాలని ఆకాంక్షించారు. మంచి పరిశోధనలతో విద్యార్థుల సృజనాత్మకత పెంపుదలతో పాటు సమాజ అభివృద్ధికి కూడా పాటు పడతారన్నారు. పీహెచ్‌డీ సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన అధ్యాపకులు వారి విలువైన సూచనలు పాటించాలని కోరారు.

డాక్టర్ కల్యాణికి అభినందనలు



డాక్టర్ కల్యాణిని అభినందిస్తున్న ప్రభుత్వ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం

ఒంగోలు సెంట్రల్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్యాణిని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణిని గురువారం కళాశాల స్టాఫ్ క్లబ్ కన్వీనర్ గంగా ధనంజయరావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు పి. యామిని అమ్మాజీ ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు. యూనివర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

శ్రీనివాసరావు సేవలు అభినందనీయం



సీనియర్ జర్నలిస్ట్ ఎస్.శ్రీనివాసరావును సత్కరిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

చీమకుర్తి: సంతనూతలపాడుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్. శ్రీనివాసరావు గత 28 సంవత్సరాలుగా సేవలందించడం అభినందనీయమని వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి వీఎస్ ప్రసాదరావు తెలిపారు. జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా గురువారం సంతనూతలపాడులో వాసవీక్లబ్, మహిళాక్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. వాసవీక్లబ్, మహిళాక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.బదరీనారాయణ, వీవీ శేషారావు, పద్మజ, చంద్రావతి, శేషారావు, పాండురంగారావు, శరత్‌బాబు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గాదెపాలెం (కొత్తపట్నం): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత కోరారు. స్వచ్ఛ సకల్పంలో భాగంగా గురువారం గాదెపాలెం గ్రామంలో పనులు పర్యవేక్షించారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, సర్పంచ్ గాదె సుబ్బారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

శ్రీగిరిలో గోకులాష్టమి వేడుకలు



గోపూజ నిర్వహిస్తున్న అర్చక స్వాములు

ఒంగోలు మెట్రో: గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు కొండమీద శ్రీగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ గోశాలలో గోపూజ కార్యక్రమాన్ని గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. యాదవరాజుల సన్మాన కార్యాక్రమంలో భాగంగా సన్నిధి గొల్లలు నరసింహారావు, శ్రీనివాసరావు, విశ్రాంత ఎంఆర్‌ఓ మూడమంచు వెంకటేశ్వర్లు, జడా నీరజ్, డి.రాజేష్, రమణయ్య, శ్యాంసుందర్‌ను ఆలయ నిర్వాహకులు సత్కరించారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 21 రకాల ప్రసాదాలను నివేదన చేశారు. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝన్సీరాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరావు, ఆలూరు లక్ష్మీకుమారి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు వేద పండితులు సిబ్బంది పాల్గొన్నారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సువాసినులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

టీటీడీ ఆధ్వర్యంలో గోపూజ

ఒంగోలు మెట్రో: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని స్థానిక కొప్పోలు గోపాలకృష్ణ మందిరంలో గురువారం గోపూజ జరిగింది. ఆలయ అర్చకులు పరాంకుశం ప్రసాద్ స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గో మహాలక్ష్మికి భక్తులచే శాస్త్రోక్తంగా గోపూజ చేయించి కొండూరి కృష్ణయ్య కృష్ణాష్టమి పండగ పర్వదినం గురించి ధార్మిక ప్రవచనం చేశారు. నగరోత్సవం, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. యాదాల పవన్ కుమార్, మోడిబోయిన శ్రీనివాసులు, ఉప్పుటూరి నాగేశ్వరరావు, కొనంకి చిరంజీవి పాల్గొన్నారు. అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న పోటీలు

ఒంగోలు మెట్రో: సంస్కార భారతి ఒంగోలు శాఖ, సంతపేట సాయి మందిరం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బాలగోకులం బాలకృష్ణుని వేషధారణ పోటీలు ఘనంగా జరిగాయి. చిన్నారులందరికీ మెమెంటోలు, సర్టిఫికెట్లు ఇచ్చారు. కేవీజీ సత్యనారాయణ ఎస్సీ ఆపరేషన్ ఏపీసీపీడీసీఎల్ ఒంగోలు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అతిథులుగా పొన్నూరు శ్రీనివాసులు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, బెల్లంకొండ సురేష్, విద్యుత్ సంఘ 327 రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొన్నారు. ముఖ్య అతిథి సత్యనారాయణ మాట్లాడుతూ సంస్కార భారతి పేరులోనే సంస్కారం ఉంటుందని.. వారి కార్యక్రమాలు వీటికి నిదర్శనమని తెలియజేస్తూ చిన్నారులను ఆశీర్వదించి మెమెంటోలు సర్టిఫికెట్లు బహూకరించారు. అతిథులు సురేష్, సంస్కార భారతి కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారులకు ఆశీర్వచనం చేశారు.

నా మట్టి.. నా దేశం నిర్వహణ



కొలచనకోటలో దారా సాంబయ్యతో పార్టీ కార్యకర్తలు నాయకులు

మద్దిపాడు: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి పిలుపు మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు దారా సాంబయ్య మద్దిపాడు మండలంలోని దొడ్డవరం మల్లవరం కొలచనకోట, వెల్లంపల్లి గ్రామాల్లో నామట్టి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మట్టి సేకరించారు. ఆమట్టిని ఢిల్లీలోని అమర వీరుల స్థూపం వరకు చేర్చనున్నట్లు తెలిపారు. రమణ, షరాబు రవికుమార్, వెంకటమురళి, కామిశెట్టి వెంకయ్య, మర్రిపూడి హరిబాబు, వాసు, గుండా సురేష్, సుబ్బారావు, వెంకటరమణ, స్వాములు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకులకు సాగర్ నీరు



సాగర్ కాలువలో వస్తున్న నీటిని పరిశీలిస్తున్న మేయర్ గంగాడ సుజాత, వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: రామతీర్థం నుంచి సాగర్ కాలువ ద్వారా ఒంగోలు నగరంలోని ఎస్ఎస్ ట్యాంకులకు వస్తున్న నీటిని గురువారం ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌తో కలిసి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి అమృత్–1 పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని మేయర్ గంగాడ సుజాత పేర్కొన్నారు.

ఒంగోలు సబర్బన్: నగరంలో నిరంతరం మురుగు కాలువల్లో పూడిక తీత పనులు నిర్వహించాలని శానిటేషన్ సిబ్బందికి నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. గురువారం గుత్తికొండవారిపాలెం డంపింగ్ యార్డును పరిశీలించారు. 33వ డివిజన్‌లో నేషనల్ డే ఆఫ్ క్లీనింగ్ ఫర్ బ్లూ స్కై కార్యక్రమంలో భాగంగా మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావులు మొక్కలు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు నియంత కుమారి భాస్కర రెడ్డి, ఢాకా సుజాత హనుమారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీరాం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రోటరీ సత్కారం



ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

చీమకుర్తి: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం చీమకుర్తిలో ఉపాధ్యాయులకు సత్కారం నిర్వహించారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చీమకుర్తి మండలంలో ఉత్తమ సేవలందించిన 12 మంది టీచర్‌లను ఎంపిక చేసి వారి సేవలను కొనియాడుతూ పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందించారు. రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు గుండా చినవెంకటేశ్వర్లు, అంబటి వీరారెడ్డి, డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు, పరాంకుశం శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉట్టి కొట్టుడు



ఒంగోలు నగరంలోని ఐశ్వర్య నగర్ కృష్ణమందిరంలో యువకుల ఉత్సాహం



అంకమ్మ పాలెంలో..



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

హోండా నూతన వేరియంట్ కారు విడుదల



ఒంగోలు మార్కెట్‌లో విడుదలవుతున్న హోండా ఎస్‌యూవీ ఎలివేట్ కారు

ఒంగోలు: ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా కంపెనీ తాజాగా ఎస్‌యూవీ ఎలివేట్ అనే నూతన వేరియంట్‌ను ఒంగోలు మార్కెట్‌లో విడుదల చేసింది. స్థానిక త్రోవగుంట వద్ద ఉన్న షోరూంలో ఈ కారును ఆర్ఎస్ ఎం.గిరీష్, సీఈవో దిలీప్, మేనేజర్ సందీప్‌లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తొలిసారిగా హోండా కంపెనీ ఎస్‌యువీ మార్కెట్ విభాగంలో అడుగుపెట్టిందన్నారు. దీని ధర మాన్యువల్ వేరియెంట్ రూ. 10.99 లక్షల నుంచి రూ. 14.99 లక్షలవరకు ఉంటుందన్నారు. ఆటోమేటిక్‌లో రూ. 13.20 లక్షలు మొదలు రూ. 15.99 లక్షల వరకు ఎక్స్‌షోరూం ధర ఉంటుందన్నారు. ఎలివేట్ నాలుగు మోడళ్లలో విడుదల చేస్తున్నామన్నారు. ఎస్‌వీ, వీ, వీఎక్స్, రెడ్ ఎక్స్ అని పేర్కొన్నారు. దీనిలో మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ రూ. 15.30, ఆటోమేటిక్ 16.32 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందన్నారు. ఎస్‌యూవీ బుకింగ్స్‌కు సంబంధించి డెలివరీ కూడా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

దేశాన్ని రక్షించేందుకే భారత్ జోడో



సంఘీబావ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

ఒంగోలు సెంట్రల్: దేశాన్ని రక్షించేందుకే రాహుల్ గాంధీ జోడో యాత్ర చేపట్టారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈద సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం అన్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టి సంవత్సరం అయిన సందర్భంగా సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఒంగోలులో గురువారం సంఘీభావ యాత్రను జిల్లా పార్టీ అధ్యక్షుడు ఈద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. సమన్వయకర్తగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ బీజేపీ కుల, మత, ప్రాంత ప్రాతిపదికను విభజించి ప్రజల మధ్య విద్వేషాలను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో ప్రజల మధ్య స్నేహాన్ని, ప్రేమను ఐకమత్యాన్ని పెంపొందించే అభివృద్ధి సాధించాలని 4081 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని చెప్పారు. ప్రకాశం భవనం వద్ద నుంచి అద్దంకి బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, కర్నూల్ రోడ్, బైపాస్ కూడలి వరకు యాత్రను చేపట్టారు. అధికార ప్రతినిధులు షేక్ సైదా, శ్రీపతి సతీష్, దర్శి ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి, వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల బాధ్యులు మల్లిఖార్జునరావు, ప్రసన్నరాజు, సుబ్బారావు, రసూల్, ఆదినారాయణ రెడ్డి, శ్రీను, బుజ్జి, మస్తాన్, సయ్యద్ జావేద్ అన్వర్, వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి జిల్లాలోని వివిధ నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు



చేజర్లలో కిట్లతో ఏవో, సర్పంచ్, రాధ శింగమనేని, రైతులు

ఒంగోలు రూరల్: ప్రకృతి వ్యవసాయం లాభకరమైనది, ఆరోగ్యకరమైనదని ఒంగోలు మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు అన్నారు. రూరల్ మండలంలోని చేజర్ల రైతుభరోసా కేంద్రంలో రైతు సాధికారిక సంస్థ కమ్యూనిటి నేచురల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ పథకం కింద ఎస్సీ రైతులకు రైతు ఒక్కొక్కరికి రూ.10,000 విలువ చేసే కిట్లను అందజేశారు. భూమి వాతావరణ మార్పు రావాలంటే ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేజర్ల సర్పంచ్ చాగంటి రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ చేజర్లలో ప్రకృతి వ్యవసాయం ఊపందుకుంటుందని స్పష్టం చేశారు. యూనిట్ ఇన్‌చార్జ్ వాకా మాధవి మాట్లాడుతూ కిట్లు పొందిన రైతులంతా చక్కగా వినియోగించుకోవాలన్నారు. ఉష, వీఏఏ కృష్ణవేణి, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, చుంచు కోటేశ్వరరావు, మధన్, మురళి, చిరంజీవి హాజరయ్యారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



నగదును అందిస్తున్న బొల్లినేని కృష్ణయ్య

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామానికి చెందిన తన్నీరు వెంకట శేషారావు బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులకు స్థానిక వైఎస్సార్ సీపీ నేత బొల్లినేని కృష్ణయ్య, సర్పంచ్ బి.కోమలి చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ బీమా ద్వారా రూ.10 వేలను అందించారు.